కలగా మిగిలిన రోడ్డు విస్తరణ

● ప్రతిపాదనలకు మంగళం ● మూసాపేట బ్రిడ్జి నుంచి మీటర్ ఫ్యాక్టరీ రోడ్డు మీదుగా నిర్మాణానికి ప్రణాళికలు

ఎర్రగడ్డ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డు విస్తరణ పనులకు ప్రతిపాదనలు రూపొందించి వాటిని తుంగలో తొక్కేశారు. ఎర్రగడ్డ జాతీయ రహదారి నుంచి సున్నంబట్టి, డాన్ బాస్కో స్కూల్ మీదుగా బోరబండ వరకు వంద ఫీట్ల రోడ్డు నిర్మాణానికి గతంలో ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రాంతం నుంచి కాకుండా మూసాపేట బ్రిడ్జి నుంచి మీటర్ ఫ్యాక్టరీ, మోతీనగర్ మీదుగా బోరబండకు 100 ఫీట్ల రోడ్డు నిర్మించడానికి ప్రస్తుతం అధికారులు పావులు కదుపుతున్నారు. సున్నం బట్టి, డాన్ బాస్కో స్కూల్ మీదుగా రోడ్డు విస్తరణ దాదాపుగా ఆగిపోయినట్టేనని విశ్వసనీయ సమాచారం. దివంగత నేత పి.జనార్దన్‌రెడ్డి హయాంలో ఎర్రగడ్డ జాతీయ రహదారి నుంచి డాన్ బాస్కో స్కూల్ మీదుగా 100 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు జరిగాయి. అప్పట్లో అధికారులు, స్థానిక నేతలు రోడ్డు విస్తరణ ప్రదేశాలను కూడా పరిశీలించారు. అనంతరం రోడ్డు విస్తరణకు అధికారులతో పాటు నాయకులు కూడా విస్తరణ నేపథ్యంలో స్థలాలను కోల్పోయే వారితో సంప్రదింపులు కూడా జరిపారు. అప్పట్లో కొంతమేరకు రోడ్డు విస్తరణకు మార్గం సునాయసమైంది. ప్రస్తుతం ఈ ప్రాంతం నుంచి రోడ్డును విస్తరించే పనులకు అధికారులు దాదాపు మంగళం పాడినట్టేనని తెలుస్తున్నది. ఇందుకు ప్రత్యామ్నాయంగా మూసాపేట బ్రిడ్జి నుంచి రోడ్డును విస్తరించే దిశలో పూర్తి స్థాయిలో సన్నాహాలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.


సున్నం బట్టి నుంచి మోతీనగర్ మీదుగా బోరబండ వెళ్లే రోడ్డు

రోడ్డు విస్తరణకు తిరస్కరణే కారణం

ఎర్రగడ్డ జాతీయ రహదారి నుంచి డాన్ బాస్కో స్కూల్ మీదుగా రోడ్డును విస్తరించడానికి ఈ ప్రాంతంలో తమ ఆస్తులను కోల్పోతున్న ఇళ్ల యజమానులు తిరస్కరిస్తున్నారని ముఖ్యంగా తెలుస్తున్నది. అధిక శాతం ఇళ్ల యజమానులు తాము ఆస్తులను కోల్పోతామని, ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం అంతంత మాత్రమే ఉండడంవల్ల తాము అంగీకరించమంటున్నారు. ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణను నిలిపివేసి మరో ప్రాంతం నుంచి రోడ్డును విస్తరించే దిశలో ప్రణాళికలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. అధిక శాతం స్థానికులు ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణకు నిరాకరించడంతో పాటు సంబంధిత ఉన్నతాధికారులతో మొరపెట్టుకోవడంతో రోడ్డు విస్తరణను నిలిపివేశారు. ఈ ప్రాంతంలో రోడ్డును విస్తరించడానికి ఉన్నతాధికారులు అనుమతులను నిరాకరించారని తెలుస్తున్నది. ఈ కారణం చేతనే డాన్ బాస్కో స్కూల్ మీదుగా రోడ్డు విస్తరణ పనులు నిర్వహించకుండా మీటర్ ఫ్యాక్టరీ రోడ్డు మీదుగా నిర్మాణ పనులను చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం.


ఎర్రగడ్డ జాతీయ రహదారి నుంచి బోరబండకు వెళ్లే రోడ్డు

వాహనదారులకూ వెసులుబాటు



డాన్ బాస్కో స్కూల్ మీదుగా రోడ్డును విస్తరిస్తేనే వాహనదారులకు వెసులుబాటుగా ఉంటుంది. ఎస్ఆర్‌నగర్ నుంచి వచ్చే వాహనదారులు బోరబండ, మోతీనగర్‌కు వెళ్లాలంటే మూసాపేట వరకు వెళ్లి అక్కడి నుంచి వంద ఫీట్ల రోడ్డు మీదుగా బోరబండ, మోతీనగర్‌కు వెళ్లాలంటే చుట్టూ తిరగాల్సి వస్తోంది. డాన్ బాస్కో స్కూల్ మీదుగానే రోడ్డు వెడల్పు చేస్తే అందరికీ అనుకూలంగా ఉంటుంది.

\- సాయి చక్రధర్, ఎర్రగడ్డ

రోడ్డు విస్తరణ చేపట్టాలి

ఎర్రగడ్డ జాతీయ రహదారి నుంచి డాన్ బాస్కో స్కూల్ మీదుగానే రోడ్డును విస్తరించాలి. ఈ ప్రాంతంలో రోడ్డును విస్తరిస్తేనే అందరికీ అనుకూలంగా ఉంటుంది. బస్సు ప్రయాణికులు ఎర్రగడ్డ చౌరస్తా నుంచి మూసాపేట బ్రిడ్జి వరకు నడుచుకుంటూ వెళ్లి బస్సులను ఎక్కాల్సి వస్తున్నది. డాన్ బాస్కో స్కూల్ మీదుగానే రోడ్డును విస్తరిస్తే ప్రయాణికులు ఇక్కడి నుంచే బస్సును ఎక్కే వెసులు బాటు ఉంటుంది. అధికారులు ఈ ప్రాంతంలోనే రోడ్డును విస్తరించే దిశలో కృషి చేయాలి.

\- మహ్మద్ అహ్మద్, ప్రేమ్‌నగర్

అటెన్షన్.. ఎలక్షన్

(5వ పేజీ తరువాయి)

అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్‌పాటిల్, ఈవీఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జీహెచ్‌ఎంసీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సువిధ ఫెసిలిటేషన్ సెంటర్, ఎంసీసీ కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సందర్శించారు. ఉల్లంఘన ఫిర్యాదులపై తీసుకునే చర్యలు, కేసుల నమోదు తదితర వివరాలను ఈవీఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి వారికి వివరించారు. అలాగే, మరో సమావేశంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ ఈనెల 23లోగా ఆయుధాలను ఆయా పోలీస్‌స్టేషన్లలో జమ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికల నియమావళిని అమలు చేయాలి

ఎన్నికల ప్రవర్తన నియామళిని పకడ్బందీగా అమలు చేయాలని హైదరాబాద్, మేడ్చల్ కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, గౌతమ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయనున్న సువిధ సెంటర్, మానిటరింగ్ సెల్ గదులను సోమవారం అనుదీప్ పరిశీలించారు. మేడ్చల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌతమ్ మాట్లాడుతూ ఆదివారం నుంచే ఎన్నికల వ్యయం లెక్కల్లోకి వస్తుందని తెలిపారు.

కట్టుదిట్టమైన భద్రత: సీపీ తరుణ్ జోషి

లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సిబ్బందిని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా సోమవారం డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులతో వీడియో సమీక్ష నిర్వహించారు. చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.


బాలానగర్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ నవీన్‌కుమార్

రూ. 1.05 లక్షలు స్వాధీనం

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా నగరవ్యాప్తంగా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ట్రై కమిషనరేట్ల పరిధిలో కేంద్ర బలగాలతో కలిసి చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీ చేస్తున్నారు. రెండోరోజు తనిఖీల్లో రూ. 1.05 లక్షల నగదు, రూ. 15.68 లక్షల విలువైన ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న ఏసీపీ వెంకటరమణ, సీఐ ఎస్వీ శేఖర్

వాహనాల తనిఖీ

బోరబండ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాంనగర్ చౌరస్తాలో సోమవారం రాత్రి ఎస్సార్‌నగర్ ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ ఎస్వి. శేఖర్ వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ప్రజలు, వాహనదారులు పాటించాలన్నారు. ఈ తనిఖీలు రోజూ వివిధ ప్రాంతాల్లో జరుగుతాయన్నారు.


● పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జీటీఎస్ దేవాలయం వద్ద పంజాగుట్ట ఏసీపీ ఎస్.మోహన్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు, సిబ్బంది - పంజాగుట్ట, మార్చి 18(ఆంధ్రజ్యోతి)

అప్పు తీర్చమన్నందుకు హత్య

● కత్తితో పొడిచి చంపిన హంతకుడు

చార్మినార్, మార్చి (ఆంధ్రజ్యోతి): తీసుకున్న అప్పు తిరిగి చెల్లించమని అడిగిన వ్యక్తిని కత్తితో పొడిచి చంపిన సంఘటన మీర్‌చౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మీర్ చౌక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్దౌసీగూడకు చెందిన మొహమ్మద్ వాజీద్ (26) వృత్తి రీత్యా మొబైల్ టెక్నీషియన్. కొన్ని రోజుల క్రితం ఆగా కాలనీ కిచెందిన ఈసా అనే వ్యక్తికి రూ.4 లక్షలు అప్పుగా ఇచ్చాడు. తీసుకున్న డబ్బులు ఇవ్వడం లేదని మొహమ్మద్ వాజీద్ సోమవారం మధ్యాహ్నం ఈసా ఇంటికి వెళ్లాడు. అక్కడ డబ్బుల విషయమై ఇద్దరు గొడవ పడ్డారు. ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో కోపోద్రిక్తుడైన ఈసా తనవద్ద ఉన్న కత్తితో మొహమ్మద్ వాజీద్‌పై విచక్షణ రహితంగా దాడి చేశాడు. తీవ్ర గాయలపాలైన మొహమ్మద్ వాజీద్ అక్కడికక్కడే మృతి చెందాడు. వాజిద్ సోదరుడు ఇబ్రహీం అక్కడికి వచ్చే వరకు వాజీద్ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మీర్ చౌక్ పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు

బర్కత్‌పుర, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గౌలిగూడ ప్రాంతానికి చెందిన ఇంద్రశేఖర్ సోమవారం ఉదయం కాచిగూడ సీసీ షరాఫ్ ఆస్పత్రి సమీపంలో రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో ముషీరాబాద్ డిపోకు చెందిన బస్సు అఫ్జల్‌గంజ్ నుంచి కుషాయిగూడ వెళ్తోంది. రోడ్డు దాటుతున్నా బస్సు ఆపడం లేదని ఇంద్రశేఖర్ బస్సును ఆపి ఆవేశంతో డ్రైవర్ సురేష్‌పై దాడి చేశాడు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు ఇంద్రశేఖర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెంగల్‌పట్టు రైలులో చోరీలు

బర్కత్‌పుర, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): చెంగల్‌పట్టు రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణిరాలి బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేట ప్రాంతానికి చెందిన రవీందర్ భార్య ఉజ్వల(47) చెంగల్‌పట్టు నుంచి చెంగల్‌పట్టు రైలులో కాచిగూడ వస్తోంది. మార్గమధ్యంలో డోన్ రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి ఎస్-9 బోగీలోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి ఉజ్వల మెడలో ఉన్న 27.5 గ్రాముల బంగారు ఆభరణాలను లాక్కొని పారిపోయారు. బాధితురాలు సోమవారం రాత్రి కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం కర్నూల్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేశామని తెలిపారు.

మరో సంఘటనలో..

అమీర్‌పేటలో డీకే రోడ్డు ప్రాంతానికి చెందిన శ్రీరామమూర్తి భార్య ఆర్.నళిని (65) ఆదివారం చెన్నై నుంచి చెంగల్‌పట్టు రైలు కాచిగూడ వస్తోంది. మార్గ మధ్యం డోన్ రైల్వేస్టేషన్ సమీపంలో ఎస్-10 బోగీలోకి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి నళిని మెడలో ఉన్న 25గ్రాముల బంగారు ఆభరణాలను లాక్కొని పారిపోయారు. బాధితురాలు సోమవారం రాత్రి కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం కర్నూలు రైల్వేపీఎస్‌కు బదిలీ చేశారు.

తొమ్మిదో అంతస్తు నుంచి కిందపడి వ్యక్తి మృతి

గాజులరామారం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణంలో అజాగ్రత్త కారణంగా నిండు ప్రాణం బలయింది. కామారెడ్డి జిల్లా బీబీ పేటకు చెందిన గుర్రాల సత్యనారాయణ.(45) సూరారం రాజీవ్ గాంధీనగర్‌లో నివాసముంటూ సూరారం మోడీ బిల్డర్స్ వద్ద పనిచేస్తున్నాడు. సోమవారం పనికి వెళ్లిన సత్యనారాయణ గ్రౌండ్ ఫ్లోర్ నుంచి తొమ్మిదో ఫ్లోర్ వరకు ఓపెన్ లిఫ్టులో ఇసుక కంకరను చేరవేశాడు. తొమ్మిదో ఫ్లోర్‌లో లిఫ్ట్ నుంచి ఇటికలను తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. దీంతో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీకి తరలించారు.

రేడియోగ్రాఫర్స్ వేతనాలు పెంచాలి

సనత్‌నగర్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రేడియోగ్రాఫర్స్ వేతనాలు పెంచాలని సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ తరపున సీఈవో శిరందాస్ శ్రీనివాస్ సోమవారం రాష్ట్ర పీఆర్‌సీ కమిటీ చైర్మన్ శివ శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రేడియోగ్రాఫర్స్ వృత్తిలో భాగంగా రోగికి నేరుగా సేవలు అందిస్తారని, సంక్రమణ వ్యాధులతోపాటు యంత్రాల నుంచి వచ్చే రేడియేషన్ కారణంగా ఇతర వ్యాధుల బారిన పడాల్సి వస్తున్నదన్నారు. ఇతర సారూప్య పారామెడికల్ సిబ్బందితో పోలుచుకున్నప్పుడు రేడియోగ్రాఫర్స్‌కు కావాల్సిన ప్రస్తుత విద్యార్హతల కారణంగా అన్యాయం జరిగిందని, పదోన్నతులకు అవకాశం లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 5 స్టేజ్ ప్రమోషన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. రేడియోగ్రాఫర్ పేరుకు బదులుగా రేడియోగ్రఫీ ఆఫీసర్‌గా మార్చాలని శ్రీనివాస్ కోరారు. దీనికి కమిషన్ చైర్మన్ శివ శంకర్ సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ ప్రతినిధులు దామోదర నాయుడు, ఎంఏ. వారిస్, ఎంఎన్‌జే ఆస్పత్రి మహేష్ బసవేని పాల్గొన్నారు.


రాష్ట్ర పీఆర్‌సీ కమిటీ చైర్మన్ శివ శంకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న శిరందాస్ శ్రీనివాస్

అయోమయంగా ఆటో కార్మికుల బతుకులు

పంజాగుట్ట, మార్చి 18(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ప్రస్తుతం ఆటో కార్మికుల బతుకులు అయోమయంగా ఉన్నాయని ఆటో బతుకులు వీక్లీ వెబ్ సీరియల్ చిత్ర హీరో, ఆటో రవి కుమార్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆటో కార్మికుల సమస్యలను అన్ని పార్టీలు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఆటో బతుకులు ప్రచార యాత్ర చేపట్టామన్నారు. యాత్ర నగరానికి చేరుకున్న సందర్భంగా సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు వేముల మారయ్య, తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.యాదయ్య, చిత్ర యూనిట్ సభ్యులు దార మధు, మాతంగి శివరాజ్‌తో కలిసి ఆటో బతుకులు వీక్లీ వెబ్ సీరియల్ మూడో ఎపిసోడ్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికుల బతుకులు దుర్భరమయ్యాయన్నారు. సమస్యలను పార్టీలు, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఆటో బతుకుల పేరుతో 100 ఎపిసోడ్‌ల వీక్లీ వెబ్ సీరియల్‌ను ప్రారంభించామని, దీనిలో భాగంగా ఈ నెల 15వ తేదీ నుంచి 24 వరకు రాష్ట్రంలో ప్రచార యాత్రను చెపడతామన్నారు. ఇప్పటి వరకు 600 కిలోమీటర్లు యాత్ర కొనసాగిందన్నారు.


ఆటో బతుకులు వీక్లీ వెబ్ సీరియల్ మూడో ఎపిసోడ్‌ను రిలీజ్ చేస్తున్న చిత్ర యూనిట్ బృందం


'సిల్క్ ఎక్స్‌పో' వస్త్ర ప్రదర్శనలో వస్త్రాలను తిలకిస్తున్న మహిళలు

నేషనల్ సిల్క్ ఎక్స్‌పోకు విశేష స్పందన

బంజారాహిల్స్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్‌నెం-12లో బీఆర్ఎస్ భవన్ సమీపంలో కళింగ కల్చరల్ హాల్‌లో ఈనెల 15వ తేదీ నుంచి 24వరకు నిర్వహిస్తున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో వస్త్ర ప్రదర్శనకు విశేష స్పందన వస్తున్నది. ఈ ప్రదర్శనలో సహజ నారపట్టు వస్త్రాల ప్రదర్శన ప్రత్యేకంగా మహిళలను ఆకట్టుకుంటుంది. సిల్క్, కాటన్ శారీస్, డిజైనర్ వేర్, ఎథ్నిక్‌వేర్, కుర్తీ ఫ్యాషన్ జువెలరీ, హోమ్ లెనిన్ తదితర ఎన్నో రకాల వస్త్రాలు ఉగాది పండుగ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన నగర వాసులను, మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నది. 24వ తేదీ వరకు అందుబాటులో ఉండే ఈ ప్రదర్శనను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

ఘనంగా విజయలక్ష్మి, శ్రీనివాసుల కల్యాణం

ఎర్రగడ్డ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ విజయలక్ష్మి ఆలయంలో 30వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం విజయలక్ష్మి, శ్రీనివాసుల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈనెల 15న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 20వ తేదీ బుధవారంతో ముగుసునున్నాయి. విజయలక్ష్మి, శ్రీనివాసుల కల్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారని ఆలయ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈబ్రహ్మోత్సవాలను త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పి.జనార్దన్, కోశాధికారి ఎంవీ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు రంగాచారి, మేనేజర్ మల్లేష్ పాల్గొన్నారు.


విజయలక్ష్మి, శ్రీనివాసుల కల్యాణం నిర్వహిస్తున్న పండితులు, తిలకిస్తున్న భక్తులు

నిలోఫర్ ఎన్ఐసీయూకు రూ.48 లక్షల విరాళం

హైదరాబాద్ సిటీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): నిలోఫర్ ఆస్పత్రిలోని నియోనాటల్ ఐసీయూను అప్‌గ్రేడ్ చేయడానికి రూ. 48 లక్షల విరాళం అందజేసినట్టు రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ అధ్యక్ష, కార్యదర్శులు వనశ్రీ ప్రొద్దుటూరు, లక్ష్మీనారాయణ దేశిని, రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ విజార్డ్స్ అధ్యక్ష, కార్యదర్శి శ్రీవర్దన్, గంటా, ఎన్.వెంకటరాజు తెలిపారు. నియోనాటల్ ఐసీయూను అప్‌గ్రేడ్ వల్ల నవజాత శిశువుల చికిత్సలో మెరుగైన సదుపాయాలు ఏర్పడుతాయని చెప్పారు. మూడు వందల మందికిపైగా హైరిస్క్ పిల్లలకు మెరుగైన చికిత్సలు అందించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

నాటి, మేటి నటుల పాటలతో గాయకుల సందడి

చిక్కడపల్లి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): నాటి, మేటి నటులు శోభన్ బాబు, కృష్ణంరాజు, కృష్ణ నటించిన చిత్రాలలోని పాటలతో గాయనీగాయకులు సందడి చేశారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ విజయ క్రియేషన్స్ ఆధ్వర్యంలో సోమవారం త్యాగరాయ గానసభలో పేరి నాగేశ్వరరావు, విజయలక్ష్మి, టీఎస్‌రావు, లలిత పాటలు ఆలపించారు. కార్యక్రమంలో గాయకుడు త్రినాథరావు, కళాభిమాని పేరి కామేశ్వరరావు, వై. మణిదీప్, కందల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమో యాప్ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా గీతామూర్తి



బర్కత్‌పుర, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): నమో యాప్ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా కాచిగూడకు చెందిన కె.గీతామూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సోమవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. కె.గీతామూర్తి మాట్లాడుతూ.. ప్రజల నుంచి మైక్రోడొనేషన్స్ సేకరించడానికి నమో యాప్ కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. బేటీ బచావో, స్వచ్ఛభారత్, కిసాన్ సేవా కార్యక్రమాలకు ప్రజలు తమవంతు విరాళాలు అందించాలని కోరారు.

టెన్త్ విద్యార్థుల సేవలకు ట్రాఫిక్ పోలీసులు రెడీ



విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతున్న ఏసీపీ శంకర్ రాజు, సీఐ వెంకట్‌రాములు

సహాయం కోసం సంప్రదించివలసిన సెల్ నెంబర్‌లు

శంకర్ రాజు	ఏసీపీ, నార్త్ జోన్	8712660613
వెంకట్‌రాములు	ఇన్‌స్పెక్టర్, గోపాలపురం	8712660621
ఉప శంకర్	ఇన్‌స్పెక్టర్, మహంకాళి	8712660622
భాస్కర్	ఇన్‌స్పెక్టర్, మారేడ్‌పల్లి	8712660625
మధుబాబు	ఇన్‌స్పెక్టర్, తిరుమలగిరి	8712660624
పాపయ్య	ఇన్‌స్పెక్టర్, బేగంపేట	8712660632
నాగయ్య	ఇన్‌స్పెక్టర్, బోయిన్‌పల్లి	8712660751

రెజిమెంటల్‌బజార్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ఏదైనా సమస్య ఏర్పడితే సహాయం అందించడానికి నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీసులు సిద్ధంగా ఉన్నారని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయినా నేపథ్యంలో పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతే ట్రాఫిక్ పోలీసు అధికారి సెల్‌ఫోన్ నంబర్‌కు నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు. మొదటిరోజు సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ సెంటర్ వద్ద పది పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ ఉన్న బోర్డులు ప్రదర్శిస్తూ మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రాములు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

బోరబండ, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ జోన్ పరిధిలోని 173 స్కూళ్లకు చెందిన పదో తరగతి విద్యార్థులు 7,974 మందికిగాను 7,933 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 41మంది విద్యార్థులు అబ్సెంట్ అయారు. సప్లమెంటరీ పరీక్ష రాసే విద్యార్థులు 52 మందికిగాను 37మంది విద్యార్థులు హాజరయ్యారు. 15మంది విద్యార్థులు అబ్సెంట్ అయ్యారని ఖైరతాబాద్ జోన్ ఉప విద్యాశాఖధికారి శ్యామ్యూల్ రాజ్ తెలిపారు.


తనిఖీ చేస్తున్న సిబ్బంది

మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కవాడిగూడ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మాదిగలతో సంబంధం లేకుండా ఎస్సీలోని 57 ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం, ప్రధాన కార్యదర్శి బానాల మంగేష్ డిమాండ్ చేశారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉపకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బేడ, బుడగ జంగాలు, డెక్కలి, బైండ్ల, మోచి, సమగర మోచి, చిందులాంటి కులాల వారి బతుకులు మారలేదన్నారు. తమ పిల్లలు చదువుకోవాలంటే ఎమ్మార్వో ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు రావడం లేదని, ఆర్డీవో ద్వారా తీసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మేడి పాపయ్య, ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు ఏర్పుల యాదయ్య, ఉప కులాల సంఘాల నాయకులు గోనె రాజు, ఎం. సాయిలు, ఎస్. విఠల్, బాలకృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న చింతల రాజలింగం, బానాల మంగేష్ తదితరులు


సదస్సులో మహిళలు

తమిళుల ఆత్మగౌరవ భవనం నిర్మించాలి

రాంనగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): తమిళుల ఆత్మగౌరవ భవనం నిర్మించాలని తెలంగాణ తమిళ సంఘం అధ్యక్షుడు ఎంకే బోస్ కోరారు. సోమవారం తెలంగాణ తమిళ సంఘం ఆధ్వర్యంలో మహిళా సదస్సు రాంనగర్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. నగరంలో అనేక సంవత్సరాలుగా నివసిస్తున్న తమిళులకు ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యా సంస్థల్లో తమిళ భాష నేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తమిళ మహిళా సంఘం నేతలు కాణీశీలం, అరుణకుమారరాజన్, వసుదమోహన్, ప్రేమసర్వమాన్, పావని, రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద టైమర్ సమయాన్ని పెంచాలి

అడ్డగుట్ట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లో ట్రాఫిక్‌కు తీవ్ర సమస్య ఏర్పడుతోంది. ఒక్కొక్క ప్రధాన కూడళి వద్ద టైమర్ సమయం తక్కువగా ఉండడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంగీత్ చౌరస్తా, రాణి గంజ్, ప్యారడైజ్ ప్యాట్నీ సెంటర్, హరిహరి కళాభవన్ ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద టైమర్ సమయం ముప్పై సెకన్స్ మించి ఎక్కువ లేకపోవడంతో రోడ్లపైనే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రధాన కూడళ్ల వద్ద ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు టైమర్ తక్కువగా ఉండడం వల్ల వెనుక రోడ్డులో క్యూలో ఉన్న వాళ్లు టైమర్‌తో నరకం అనుభవిస్తున్నారు. అసలే ఎండాకాలం కావడంతో సికింద్రాబాద్ ట్రాఫిక్ సమస్యలపై ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్న విమర్శలు వస్తున్నాయి. ఒక్కొక్క ప్రధాన కూడళ్ల వద్ద 2 నిమిషాలు లేదంటే మూడు నిమిషాలు టైమర్ ఉంటే ఆ సమయంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుందని కొందరు వాహనదారులు అభిప్రాయ పడుతున్నారు. టైమర్ విషయంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నారు.

మూడేళ్లుగా పింఛన్‌ల కోసం ఎదురుచూపులు

అడ్డగుట్ట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి రెవెన్యూ పరిధిలో దరఖాస్తు చేసుకున్న పింఛన్లు మూడేళ్లు అయినా రాకపోవడంతో లబ్ధిదారులు హైరానా పడుతున్నారు. ఎప్పుడెప్పుడు వస్తాయా అని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక మరోసారి పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి అధికారులు సర్వే చేశారు. ఈ రెవెన్యూ పరిధిలో భర్తలేని మహిళలు (291) వృద్ధాప్య (281), ఒంటరి మహిళ (67) దివ్యాంగులు (82) దరఖాస్తు చేసుకున్నారు. అయినప్పటికీ వారికీఇంకా పింఛన్లు రావడంలేదు. పింఛన్ల కోసం మారేడుపల్లి రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారి నుంచి వివరాలు సర్వేలు చేశామని, ఒకటి కూడా పెండింగ్‌లో లేదని డిప్యూటీ తహసిల్దార్ శివకుమార్ తెలిపారు. తమకు వచ్చిన దరఖాస్తుల్లో 731 మందికి సర్వే చేయడం జరిగిందని, ప్రభుత్వం నుంచి పోర్టల్ ఒపెన్ కాగానే పింఛన్లపై ప్రత్యేకదృష్టి పెడతామని అన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కంటోన్మెంట్ టికెట్ నాగేష్‌కు కేటాయించాలి

తిరుమలగిరి మార్చి 18 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికలో తెలంగాణ ఉద్యమకారుడు గజ్జెల నాగేష్‌కు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఉద్యమకారులు కోరారు. సోమవారం బొల్లారంలోని తోట ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యమకారులు అందరం కలసి భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు రవీంద్రగుప్తా, ప్రభుగుప్తా, మురళియాదవ్, అరుణ్ యాదవ్, రాజుసింగ్, రాజు, సత్యనారాయణగౌడ్, సతీష్, శ్యామ్, మహిళలు దయమని, మీనా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు అవకాశం ఇవ్వాలి

బోయినపల్లి, మార్చి 18(ఆంధ్రజ్యోతి): రాబోయే సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికలో అన్ని పార్టీలు మాదిగలకు అవకాశం ఇవ్వాలని ఎంఆర్‌పీఎస్ నాయకుడు ఇటిక గోపి డిమాండ్ చేశారు. సోమవారం బోయినపల్లిలోని డైమండ్ పాయింట్‌లో కంటోన్మెంట్ ఎంఆర్‌పీఎస్ నాయకులు ఇటుక గోపి మాదిగ, శ్రీకిషన్ మాదిగ, అజిత్ కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో కంటోన్మెంట్ మాదిగల ఆత్మగౌరవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇటిక గోపి మాదిగ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో మాదిగ కులం ఓట్లు ఎక్కువ ఉన్నాయి.. కానీ అన్నిపార్టీలు మాదిగలను విస్మరిస్తూ వివక్ష చూపుతూ మాదిగలకు టికెట్ ఇవ్వడంలేదన్నారు. ఈ సారి అన్ని పార్టీలు మాదిగలకు కార్యక్రమంలో సునీల్ మాదిగ, కొంపల్లి శ్రీకాంత్, మురళి, షర్వీన్, శివ తదితరులు పాల్గొన్నారు.


సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించిన సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజ్ యాదవ్, అశోక్ తదితరులు
- బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి

సీతాఫల్‌మండిలో తాగుబోతుల హల్‌చల్

బౌద్ధనగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మధ్యరాత్రి సీతాఫల్‌మండిలో మద్యం మత్తులో కొందరు యువకులు హల్‌చల్ చేశారు. అందులో ఒకరిని పట్టుకోగా మరో నలుగురు పరారీలో ఉన్నారు. చిలకలగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతాఫల్‌మండి మేడిబావి బస్తీలో ఓ భవనంపై ఐదుగురు యువకులతో పాటు యువతి కలిసి అద్దెకు ఉంటున్నారు. మద్యం మత్తులో ఆదివారం మధ్యరాత్రి హల్‌చల్ చేయడంతో స్థానికులు వాళ్లను ప్రశ్నించారు. దీంతో వారు బస్తీవాళ్లపై దాడులకు ఎగబడ్డారు. ఈ దాడిలో నర్సింగ్‌రావు అనే వ్యక్తి తలకు తీవ్రంగా గాయమవడంతో స్థానిక ఆస్పత్రికి తరలించారు. స్థానికులు వెంటనే పోలీస్ కంట్రోల్‌రూంకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపు చేశారు. ప్రధాన నిందితుడు నిఖిల్ ఫ్రాన్సిస్ (20)ను అదుపులోకి తీసుకోగా మహిళతో పాటు మరో నలుగురు వ్యక్తులు పరారీలలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ యువకులలో ఒకరు కత్తితో బస్తీవాళ్లను బెదిరించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. బాధితుడు నర్సింగ్‌రావు ఫిర్యాదు మేరకు చిలకలగూడ పోలీసులు కేసు నమోదు చేసి పరారీలలో ఉన్న ఐదుగురి కోసం గాలిస్తున్నారని ఎస్సై బాలరాజు తెలిపారు.


కళాకారులను సత్కరిస్తున్న అతిథులు

కళలు మన జాతి సంపద

రవీంద్రభారతి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): శాస్త్రీయ, జానపద కళలు మన దేశ వారసత్వ సంపద అని మాజీ ఎంపీ డా.వేణుగోపాలచారి అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో సృజన ఆర్ట్ థియేటర్స్ 34వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వేణుగోపాలచారి చిన్నారి కళాకారులను సత్కరించి అభినందించారు. సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాట్య గురువు ఝాన్సీరాం, హరిణి కందాళ, స్వరాజ్య లక్ష్మి, రాధికా శ్రీనివాస్, సృజన సంస్థ అధ్యక్షుడు పురుషోత్తం, గాంధీ, రత్నాకర్‌శర్మ పాల్గొన్నారు.


నూతనంగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి సన్మానం చేసిన సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రాంలీల తదితరులు - అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి


సీతాఫల్‌మండి వీరమాచనేని హైస్కూల్ వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు


వారాసిగూడ జవహర్ పీఎస్ స్కూల్ వద్ద విద్యార్థులు, తలిదండ్రులు


పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్తున్న తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు

మొదటి రోజు ప్రశాంతం

- ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు
- కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు

సికింద్రాబాద్, కంటోన్మెంట్ జోన్ బృందం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, కంటోన్మెంట్ పరిధిలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా సంబంధిత అధికారులు తగినచర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో పెట్టారు. అదేవిధంగా విద్యార్థులకు అత్యవసర ప్రాథమిక వైద్య సదుపాయాలను కూడా సమకూర్చారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులను పరిశీలించిన అనంతరం హాల్ టిక్కెట్‌లను చూపించిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఒక నిమిషం నిబంధనలు లేకపోవడంతో 9:35 నిమిషాల వరకు విద్యార్థులను అనుమతించారు.


పరీక్షా కేంద్రంలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు


విద్యార్థులకు ఆల్‌దిబెస్ట్ చెప్తున్న చిలకలగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు


నోటీస్ బోర్డును పరిశీలిస్తున్న ఓ విద్యార్థి తండ్రి


వారాసిగూడలో జవహర్ పీఎస్ స్కూల్ వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయుడు


సీఎంఆర్ స్కూల్ పరీక్షా కేంద్రంలో విద్యార్థుల హాల్‌టికెట్‌లను పరిశీలిస్తున్న సిబ్బంది

అటెన్షన్.. ఎలక్షన్

(5వ పేజీ తరువాయి)


మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్‌పాటిల్, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సువిధ ఫెసిలిటేషన్ సెంటర్, ఎంసీసీ కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సందర్శించారు. ఉల్లంఘన ఫిర్యాదులపై తీసుకునే చర్యలు, కేసుల నమోదు తదితర వివరాలను ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి వారికి వివరించారు. అలాగే, మరో సమావేశంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ ఈనెల 23లోగా ఆయుధాలను ఆయా పోలీస్ స్టేషన్లలో జమచేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికల నియమావళిని అమలు చేయాలి

ఎన్నికల ప్రవర్తన నియమళిని పకడ్బందీగా అమలు చేయాలని హైదరాబాద్, మేడ్చల్ కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, గౌతమ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయనున్న సువిధ సెంటర్, మానిటరింగ్ సెల్ గదులను సోమవారం అనుదీప్ పరిశీలించారు. మేడ్చల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌతమ్ మాట్లాడుతూ ఆదివారం నుంచే ఎన్నికల వ్యయం లెక్కల్లోకి వస్తుందని తెలిపారు.

కట్టుదిట్టమైన భద్రత: సీపీ తరుణ్ జోషి

లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సిబ్బందిని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా సోమవారం డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులతో వీడియో సమీక్ష నిర్వహించారు. చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.

రూ. 1.05 లక్షలుస్వాధీనం

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా నగరవ్యాప్తంగా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ట్రై కమిషనరేట్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో కలిసి చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీ చేస్తున్నారు. రెండో రోజు తనిఖీల్లో రూ. 1.05 లక్షల నగదు, రూ. 15.68 లక్షల విలువైన ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు.

రేడియోగ్రాఫర్స్ వేతనాలు పెంచాలి


రాష్ట్ర పీఆర్సీ కమిటీ చైర్మన్ శివశంకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న శిరందాస్ శ్రీనివాస్

సనత్‌నగర్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రేడియోగ్రాఫర్స్ వేతనాలు పెంచాలని సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ తరఫున సీఈవో శిరందాస్ శ్రీనివాస్ సోమవారం రాష్ట్ర పీఆర్సీ కమిటీ చైర్మన్ శివ శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రేడియోగ్రాఫర్స్ వృత్తిలో భాగంగా రోగికి నేరుగా సేవలు అందిస్తారని, సంక్రమణ వ్యాధులతోపాటు యంత్రాల నుంచి వచ్చే రేడియేషన్ కారణంగా ఇతర వ్యాధుల బారిన పడాల్సి వస్తున్నదన్నారు. ఇతర సారూప్య పారామెడికల్ సిబ్బందితో పోలుచుకున్నప్పు డు రేడియోగ్రాఫర్స్‌కు కావాల్సిన ప్రస్తుత విద్యార్హతల కారణంగా అన్యాయం జరిగిందని, పదోన్నతులకు అవకాశం లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 5 స్టేజ్ ప్రమోషన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. రేడియోగ్రాఫర్ పేరుకు బదులుగా రేడియోగ్రఫీ ఆఫీసర్‌గా మార్చాలని శ్రీనివాస్ కోరారు. దీనికి కమిషన్ చైర్మన్ శివ శంకర్ సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రఫర్స్ ప్రతినిధులు దామోదర నాయుడు, ఎంఏ. వారిస్, ఎంఎన్‌జే ఆస్పత్రి మహేష్ బసవేని పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు

బర్కత్‌పుర, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గౌలిగూడ ప్రాంతానికి చెందిన ఇంద్రశేఖర్ సోమవారం ఉదయం కాచిగూడ సీసీ షరాఫ్ ఆస్పత్రి సమీపంలో రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో ముషీరాబాద్ డిపోకు చెందిన బస్సు అఫ్జల్‌గంజ్ నుంచి కుషాయిగూడ వెళ్తోంది. రోడ్డు దాటుతున్నా బస్సు ఆపడం లేదని ఇంద్రశేఖర్ బస్సును ఆపి ఆవేశంతో డ్రైవర్ సురేష్‌పై దాడి చేశాడు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు ఇంద్రశేఖర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తొమ్మిదో అంతస్తు నుంచి కిందపడి వ్యక్తి మృతి

గాజులరామారం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణంలో అజాగ్రత్త కారణంగా నిండు ప్రాణం బలయింది. కామారెడ్డి జిల్లా బీబీ పేటకు చెందిన గుర్రాల సత్యనారాయణ.(45) సూరారం రాజీవ్ గాంధీనగర్‌లో నివాసముంటూ సూరారం మోడీ బిల్డర్స్ వద్ద పనిచేస్తున్నాడు. సోమవారం పనికి వెళ్లిన సత్యనారాయణ గ్రౌండ్ ఫ్లోర్ నుంచి తొమ్మిదో ఫ్లోర్ వరకు ఓపెన్ లిఫ్టులో ఇసుక కంకరను చేరవేశాడు. తొమ్మిదో ఫ్లోర్‌లో లిఫ్ట్ నుంచి ఇటికలను తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. దీంతో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీకి తరలించారు.

మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కవాడిగూడ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మాదిగలతో సంబంధం లేకుండా ఎస్సీలోని 57 ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం, ప్రధాన కార్యదర్శి బానాల మంగేష్ డిమాండ్ చేశారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉపకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బేడ, బుడగ జంగాలు, డెక్కలి, బైండ్ల, మోచి, సమగర మోచి, చిందులాంటి కులాల వారి బతుకులు మారలేదన్నారు. తమ పిల్లలు చదువుకోవాలంటే ఎమ్మార్వో ద్వారా కులధ్రువీకరణ పత్రాలు రావడం లేదని, ఆర్డీవో ద్వారా తీసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మేడి పాపయ్య, ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు ఏర్పుల యాదయ్య, ఉప కులాల సంఘాల నాయకులు గోనె రాజు, ఎం. సాయిలు, ఎస్. విఠల్, బాలకృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


సుభద్రను సన్మానిస్తున్న ఎల్లూరి శివారెడ్డి, చెన్నయ్య, తదితరులు

ఈ సాహిత్యంలో మేమెక్కడ..? జూపాక సుభద్ర

రవీంద్రభారతి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా, సామాజికంగా అట్టడుగున ఉన్న స్త్రీల జీవితం గురించి నేను చదివిన పుస్తకాల్లో ఎక్కడా లేకపోవడమే తనను తరువాత కాలంలో కవయిత్రి, రచయిత్రిగా చేసిందని ప్రముఖ రచయిత్రి, కవయిత్రి జూపాక సుభద్ర అన్నారు. సోమవారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో నేను నా రచనలు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... 11వ సంతానంగా జన్మించిన తాను చదువుకోడానికి వీలు లేని పరిస్థితులను ఎదురొడ్డి బాల్య వివాహాన్ని తప్పించుకొని సాంఘిక సంక్షేమ శాఖ హస్టల్‌లో చేరానని... అక్కడ ఎన్నో అవాంతరాలు కాళ్లకు అడ్డం పడ్డా అస్థిత్వ వాద సాహిత్య అధ్యాయనం మున్ముందుకు నడిపిందని సుభద్ర తెలిపారు. పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ సాహిత్యంలో బడుగు వర్గాల గొంతు వినిపించిన జూపాక సుభద్ర అభినందనీయురాలన్నారు. ఎన్నో కష్టాలు పడుతూ ఉన్నత స్థితికి చేరడం వెనుక ఆమె కృషి ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య కోశాధికారి మంత్రి రామారావు, ప్రాచ్య కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సిల్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెంగల్‌పట్టు రైలులో చోరీలు

బర్కత్‌పుర, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): చెంగల్‌పట్టు రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణిరాలి బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేట ప్రాంతానికి చెందిన రవీందర్ భార్య ఉజ్వల(47) చెంగల్‌పట్టు నుంచి చెంగల్‌పట్టు రైలులో కాచిగూడ వస్తోంది. మార్గమధ్యంలో డోన్ రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి ఎస్-9 బోగీలోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి ఉజ్వల మెడలో ఉన్న 27.5 గ్రాముల బంగారు ఆభరణాలను లాక్కొని పారిపోయారు. బాధితురాలు సోమవారం రాత్రి కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశా రు. కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం కర్నూల్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేశామని తెలిపారు.

మరో సంఘటనలో..

అమీర్‌పేటలో డీకే రోడ్డు ప్రాంతానికి చెందిన శ్రీరామమూర్తి భార్య ఆర్.నళిని (65) ఆదివారం చెన్నై నుంచి చెంగల్‌పట్టు రైలు కాచిగూడ వస్తోంది. మార్గమధ్యం డోన్ రైల్వేస్టేషన్ సమీపంలో ఎస్-10 బోగీలోకి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి నళిని మెడలో ఉన్న 25గ్రాముల బంగారు ఆభరణాలను లాక్కొని పారిపోయారు. బాధితురాలు సోమవారం రాత్రి కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం కర్నూలు రైల్వేపీఎస్‌కు బదిలీ చేశారు.

అప్పు తీర్చమన్నందుకు హత్య

- కత్తితో పొడిచి చంపిన హంతకుడు

చార్మినార్ మార్చి (ఆంధ్రజ్యోతి): తీసుకున్న అప్పు తిరిగి చెల్లించమని అడిగిన వ్యక్తిని కత్తితో పొడిచి చంపిన సంఘటన మీర్‌చౌక్ పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. మీర్ చౌక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్దాదిగూడకు చెందిన మొహమ్మద్ వాజీద్ (26) వృత్తి రిత్యా మొబైల్ టెక్నీషియన్. కొన్ని రోజుల క్రితం ఆగా కాలనీ కిచెందిన ఈసా అనే వ్యక్తికి రూ.4 లక్షలు అప్పుగా ఇచ్చాడు. తీసుకున్న డబ్బులు ఇవ్వడం లేదని మొహమ్మద్ వాజీద్ సోమవారం మధ్యాహ్నం ఈసా ఇంటికి వెళ్లాడు. అక్కడ డబ్బుల విషయమై ఇద్దరు గొడవ పడ్డారు. ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో కోపోద్రిక్తుడైన ఈసా తనవద్ద ఉన్న కత్తితో మొహమ్మద్ వాజీద్‌పై విచక్షణ రహితంగా దాడి చేశాడు. తీవ్ర గాయలపాలైన మొహమ్మద్ వాజీద్ అక్కడికక్కడే మృతి చెందాడు. వాజిద్ సోదరుడు ఇబ్రహీం అక్కడికి వచ్చే వరకు వాజీద్ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మీర్ చౌక్ పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్తున్న ఏసీపీ శంకర్ రాజు, సీఐ వెంకట్‌రాములు

పదో తరగతి విద్యార్థుల సేవకు నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీసులు రెడీ

సహాయం కోసం సంప్రదించివలసిన సెల్ నెంబర్‌లు..		
శంకర్ రాజు	ఏసీపీ, నార్త్ జోన్	8712660613
వెంకట్‌రాములు	ఇన్‌స్పెక్టర్, గోపాలపురం	8712660621
ఉప శంకర్	ఇన్‌స్పెక్టర్, మహంకాళి	8712660622
భాస్కర్	ఇన్‌స్పెక్టర్, మారేడ్‌పల్లి	8712660625
మధుబాబు	ఇన్‌స్పెక్టర్, తిరుమలగిరి	8712660624
పాపయ్య	ఇన్‌స్పెక్టర్, బేగంపేట	8712660632
నాగయ్య	ఇన్‌స్పెక్టర్, బోయిన్‌పల్లి	8712660751

రెజిమెంటల్‌బజార్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ఏదైనా సమస్య ఏర్పడితే సహాయం అందించడానికి నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీసులు సిద్ధంగా ఉన్నారని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయినా నేపథ్యంలో పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవడంలో ఇబ్బందులు తలెత్తితే ట్రాఫిక్ పోలీసు అధికారి సెల్‌ఫోన్ నంబర్‌కు నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు. మొదటిరోజు సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ సెంటర్ వద్ద పది పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ ఉన్న బోర్డులు ప్రదర్శిస్తూ మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రాములు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం


కొండల్‌రావు

అడ్డగుట్ట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ మెట్టుగూడకు చెందిన చింతల కొండలరావు (33) ఈనెల 15న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. వెంటనే కుటుంబసభ్యులు స్నేహితులు బంధువుల ఇళ్లలో వాకబు చేయగా ఎలాంటి ఆచూకీ దొరకలేదు. వెంటనే అదేరోజు బంధువు విజయదుర్గ లాలాగూడ పోలీసులకు ఫిర్యాదు చేయగా రెండు మూడు రోజులు పోలీసులు లుక్‌ఔట్ నోటీస్ జారీ చేశారు ఎంతకు కొండలరావు ఆచూకి తెలియకపోవడంతో 18న లాలాగూడ పోలీసులు మిస్సింగ్ కేసు కింద నమోదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతడి కోసం గాలించే పనిలో ఉన్నామని ఎస్సై తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాల మధ్య నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని రైలు ఢీకొట్టడంతో మృతి చెందిన ఘటన అల్వాల్ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్ - బొల్లారం బజారు రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం గుర్తుతెలియని 35 ఏళ్ల వ్యక్తి రైలు పట్టాల మధ్య నడుచుకుంటూ వెళుతుండగా రైలు రాకను గమనించకపోవడంతో రైలు ఢీకొని బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వేపోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. మృతుని ఆచూకి తెలిస్తే వెంటనే సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి జారిపడి బీటెక్ విద్యార్థి మృతి


సుమంత్(ఫైల్)

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ రైలు నుంచి కిందపడి బీటెక్ విద్యార్థి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కల్లూరి గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు నీలం సుమంత్ (20)తో పాటు సోదరుడు పోశక్‌లు ఇద్దరు కలిసి ఎల్బీనగర్‌లోని టీబీఆర్ కాలనీలో అద్దెకు ఉంటూ బీటెక్ చదువుకుంటున్నారు. తన స్వంత గ్రామానికి వెళ్లేందుకు ఇద్దరు కలిసి శనివారం రాత్రి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు ప్లాట్‌ఫాంపైకి రాగానే రైలు ఎక్కేందుకు ప్రయత్నించిన సుమంత్ ప్రమాదవశాత్తూ కిందపడి రైలు పట్టాల మధ్యలో పడిపోయి స్పృహ కోల్పోయాడు. వెంటనే సోదరుడు పోశక్ గాయపడ్డ సుమంత్‌ను బయటికితీసి వెంటనే బేగంపేట్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే సుమంత్ చనిపోయాడని ధృవీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. సోమవారం పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులకు అప్పగిస్తామని రైల్వేపోలీసులు తెలిపారు.


మెట్టుగూడ బీజేపీ సీనియర్ నాయకుడు రాజేష్ సికింద్రాబాద్ జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన సందర్భం పురస్కరించుకుని సోమవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు.
-చిలకలగూడ, ఆంధ్రజ్యోతి